వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం

- వచ్చే ఎన్నికల్లో అన్ని అసెంబ్లీ, ఎంపీ స్థానాలను గెలిచి తీరుతాం
- ఎమ్మెల్యే వాసుబాబు, ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్ యాదవ్ వెల్లడి
- భీమడోలులో భారీ మోటార్ బైక్ ర్యాలీ



గుండుగొలను టూ పోలసానిపల్లి జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున్న మోటార్ బైక్ ర్యాలీ చేస్తున్న పార్టీ శ్రేణులు

భీమడోలు: రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ సృష్టించే ప్రభంజనంలో విపక్ష పార్టీలు కొట్టుకుపోవడం ఖాయమని, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గెలుపే లక్ష్యంగా ఎన్నికల శంఖారావం పేరిట ఆదివారం ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో తలపెట్టిన భారీ మోటార్ బైక్‌ల ర్యాలీ పార్టీ శ్రేణుల్లో ఫుల్‌జోష్‌ను నింపింది. ఉంగుటూరు నియోజకవర్గంలోని భీమడోలు మండలానికి శివారులోని కొల్లేరు గ్రామం చెట్టున్నపాడు పంచాయతీ శివారున గల మల్లవరంలో సుమారు 1,200 మోటార్ బైక్‌ల ర్యాలీని ఎమ్మెల్యే వాసుబాబు, ఎంపీ అభ్యర్థి సునీల్ యాదవ్ ప్రారంభించారు. అక్కడ నుంచి ఆగడాలలంక, భోగాపురం, గుండుగొలను మీదుగా పోలసానిపల్లి, భీమడోలు మీదుగా అంబర్‌పేట నుంచి కురెళ్లగూడెం చేరుకుని అక్కడ నుంచి పూళ్ల, ఎంఎంపురంలో ర్యాలీ విజయవంతంగా ముగిసింది. పార్టీ శ్రేణులు ఉరకలేసిన సమరోత్సాహంతో కేరింతలు కొడుతూ 35 కిలోమీటర్ల మేర ర్యాలీ చేసి ఉప్పొంగిన ఉత్సాహంతో ముందుకు సాగారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు తన బైక్‌పై కారుమూరి సునీల్‌తో కలిసి అన్ని గ్రామాల్లో పర్యటించారు. గుండుగొలను నుంచి పోలసానిపల్లి వరకు జాతీయ రహదారి మోటార్ బైక్‌ల ర్యాలీ కిక్కిరిసింది. పోలసానిపల్లి ఎంపీటీసీ అంబటి దేవి హారతి ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తరలివచ్చారు. గుండుగొలనులో బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

వైఎస్సార్ సీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం

ఎంఎంపురంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుబాబు, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్ ప్రసంగించారు. వాసుబాబు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని మరోసారి గెలిపించేందుకు నియోజకవర్గ ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీని ఎదుర్కొనేందుకు టీడీపీ, జనసేన పొత్తు పెట్టుకున్నాయని, ఈ రెండు పార్టీల అధ్యక్షులు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ బీజేపీతో కాళ్లబేరాలు చేసి వారితో పొత్తుపెట్టుకున్నారన్నారు. ఆ పార్టీలను వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓడించి తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఎన్నికల శంఖారావం పేరుతో నిర్వహించిన భారీ బైక్ ర్యాలీని విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో రాష్ట్రంలోని వై నాట్ 175 ఎమ్మెల్యేలు, 25 ఎంపీ స్థానాలను గెలుపొందే లక్ష్యంతో కృషి చేస్తున్నామన్నారు. ప్రజలంతా ఎన్నికల్లో రెండు బటన్లు వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏలూరు ఎంపీ పరిధిలోని ఏడు నియోజకవర్గాలను గెలుపొంది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహుమతిగా అందిస్తామన్నారు. భీమడోలు మండలంలోని మోటార్ బైక్ ర్యాలీకి అశేషంగా పార్టీగా శ్రేణులు తరలివచ్చారని అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు రావిపాటి సత్యశ్రీనివాస్, మండల బాధ్యులు పుప్పాల కార్తీక్, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, డీసీసీబీ డైరెక్టర్ కందులపాటి శ్రీనివాసరావు, ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, మండల యూత్ అధ్యక్షుడు మద్దుల రాజా, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, సీహెచ్‌సీ చైర్మన్ చింతా రాము, సర్పంచులు దాయం సుజాత, నీలం శ్రీనివాసరావు, మానుకొండ నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, జిల్లా ఎస్సీ సెల్ సంయుక్త కార్యదర్శి అంబటి నాగేంద్రప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజలకు అభివాదం తెలుపుతున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్



ఎంఎంపురంలో వాసుబాబు, సునీల్‌యాదవ్‌కు హారతులిస్తున్న మహిళలు

నేడు 'చేయూత' సభ

ఉంగుటూరు: గోపీనాథపట్నంలో సోమవారం మండల స్థాయి వైఎస్సార్ చేయూత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐకేపీ ఏపీఎం పద్మావతి ఆదివారం తెలిపారు. గ్రామంలోని కల్యాణ మండపంలో మధ్యాహ్నం రెండు గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ఎమ్మెల్యే వాసుబాబు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4,735 మంది లబ్ధిదారులకు రూ. 8.88 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

విభజన హామీలను విస్మరించిన బీజేపీ

గణపవరం: రాష్ట్రానికి ఇచ్చిన విభజన హామీలేవీ నెరవేర్చకుండా ప్రజలను మోసగించిన బీజేపీతో ఎలా పొత్తు కుదుర్చుకున్నారని టీడీపీ, జనసేన పార్టీలను సీపీఐ జిల్లా కార్య దర్శి కోనాల భీమారావు ప్రశ్నించారు. ఆదివారం గణపవరం వర్తక సంఘ భవనంలో నిర్వహించిన మండల సీపీఐ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల క్రితం ఇచ్చిన విభజన హామీలు ఇంతవరకూ నెరవేర్చకపోయినా బీజేపీని ఏనాడు చంద్రబాబు ప్రశ్నించలేదని అన్నారు. ఇప్పుడు అధికారం కోసం బీజేపీతో జత కట్టడం టీడీపీకి ఆత్మహత్యా సదృశ్యమన్నారు. అవకాశవాదం, స్వార్థం కోసమే బీజేపీ పంచన చేరి రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు తీరని అన్యాయం చేస్తున్నా రని ఆయన విమర్శించారు. రానున్న ఎన్నికలలో ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. సమావేశంలో సీపీఐ నాయకులు పి.శ్రీనివాసరావు, సీతారాం ప్రసాద్, దాసరి సుబ్బారావు, యాళ్ల నాగేశ్వరరావు, తాడేల శ్రీనివాసరావు, అడపా పెద్దిరాజు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నారాయణపురంలో ఉచిత మెగా వైద్యశిబిరం



ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు: నారాయణపురంలో ఆదివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రారంభించారు. నారాయపురంలోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులు దాట్ల దివ్య సరోజ, షాజియా సుల్తానా, ఎం.సింహాచలం, ఎస్.శివరామిరెడ్డి, పి.సతీష్‌కుమార్‌రాజు వైద్య సేవలు, మందులు ఉచితంగా అందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అడపా శోభారాణి, కార్యదర్శి ఆకుల పాండురంగ, నూకల రోహిత్ నాయుడు, సభ్యులు పాల్గొన్నారు.

'సిద్ధం' సభను తిలకించిన నాయకులు



వడ్డిగూడెంలో సిద్ధం సభను తిలకిస్తున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

పెదపాడు: అద్దంకి సమీపంలోని మేదరమెట్లలో ఆదివారం నిర్వహించిన 'సిద్ధం' సభను పెదపాడు మండలంలోని వడ్డిగూడెం గ్రామంలో నిర్వహించిన చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలతోపాటు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ భారీ స్క్రీన్‌పై తిలకించారు. వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవకుమార్, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని మహిళలు, నాయకులు ఎంతో ఆసక్తిగా తిలకించారు.

విద్యార్థులు పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా చదవాలి

భీమడోలు: విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉత్తీర్ణులు కావాలని, ఉన్నత స్థితికి చేరుకోవాలని సూరప్పగూడెం రక్షణ సైన్యం పాస్టర్ భూపతి అన్నారు. గ్రామంలోని చర్చిలో ఆదివారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మండే సుధాకర్ ఆధ్వర్యంలో పాస్టర్ భూపతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. దాత బోడ ఆదినారాయణ ఆర్థిక సాయంతో పదో తరగతి పరీక్షలకు సిద్ధ మవుతున్న విద్యార్థులకు అవసరమైన అభ్యసనా సామగ్రిని ఉచితంగా అందించారు. పెద్దలు మన్నిక, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

తాపీ పనివార్ల సంఘం అధ్యక్షుడిగా సోమరాజు



భీమడోలులో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

భీమడోలు: భీమడోలు సంత మార్కెట్ వద్ద అమ్మవార్ల ఆలయం వద్ద ఆదివారం భీమడోలు తాపీ పనివార్ల సంక్షేమ సంఘం నూతన కార్యకర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. నూతన అధ్యక్షుడిగా కేతినేటి సోమరాజు, సంయుక్త కార్యదర్శిగా షేక్ నాగూర్, కార్యదర్శిగా ఈత కోట తాతాజీ, కోశాధికారిగా ఈతకోట వీరరాఘవ, సభ్యుడిగా గాదం రాము, యర్రంశెట్టి ఫణికుమార్, యర్రంశెట్టి శివ, ఈతకోట నరేష్, చిన్నం నాని, గౌరవ అధ్యక్షుడిగా కోటి పల్లి సీతారామయ్యను ఎన్నుకున్నారు. సంఘ సభ్యుల సంక్షేమానికి కృషిచేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు

సంక్షేమ సారథి జగనన్నను గెలిపించుకుందాం



నిడమర్రు: బువ్వనపల్లిలో జగన్ ప్రభుత్వానికి మద్దతు కోరుతున్న పుప్పాల కన్నబాబు



ఉంగుటూరు: కైకరంలో పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

నిడమర్రు: సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని ఆ పార్టీ నిడమర్రు బాధ్యుడు పుప్పాల కన్నబాబు ఓటర్లను కోరారు. ఆదివారం బువ్వనపల్లిలో కన్నబాబు, బావాయిపాలెంలో సొసైటీ అధ్యక్షుడు నిమ్మల బుజ్జి, కొవ్విడిలో ఎంపీపీ ధనుకొండ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు ఓటు ద్వారా మద్దతు తెలపాలని ప్రజలను కోరారు. ఆయా గ్రామాల్లో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, వైస్ ఎంపీపీ సమయం వీరరాఘవులు, దేవస్థానం చైర్మన్ అల్లుమోలు అంతిర్వేది, అల్లుమోలు గంగారావు, పెరుకుల భీమేష్, పెరుకుల సీతారాం, సంకు పుల్లయ్య, చీకట్ల కృష్ణ, కోడూరి సత్తిబాబు, వలవు జగదీష్, జాలాది రవి, పాపోలు వెంకట సుబ్బారావు, నిమ్మల రమేష్, పాపోలు సుబ్బారావు, కొండా సంగయ్య, గుండుమోలు చిన్న, ధనుకొండ బుజ్జి, తదితరులున్నారు.

కైకరంలో విస్తృత ప్రచారం

ఉంగుటూరు: కైకరంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని 8వ రోజు పడమట వీధి 7వ వార్డులో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ అధ్యక్షుడు పుప్పాల గోపి, జెడ్పీటీసీ కోరిపల్లి జయలక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ పేదలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హతే ప్రామాణికంగా అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్ రెడ్డిదే అన్నారు. ప్రచారంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధిని విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కైకరం గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మట్టా మురళి, గ్రామ వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు నక్క శ్రీనివాసరావు, ఏలూరు జిల్లా ఎస్సీ మోనిటరింగ్ కమిటీ మెంబర్ గంజి ప్రభాకర్ రావు, ఏలూరు జిల్లా క్రిస్టియన్ మైనారిటీ కార్యదర్శి చిన్నం అనిల్‌కుమార్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

పథకాలపై ఇంటింటా ప్రచారం



సరిపల్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గణపవరం: ఐదేళ్ల జగన్ పాలనలో మీకు, మీ కుటుంబానికి ఏమైనా లబ్ధి కలిగితే ఆయనను మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి మద్దతుగా నిలవాలని మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షురాలు చనుమూరి లక్ష్మీదుర్గ, వైఎస్సార్ సీపీ నాయకులు ప్రజలను కోరారు. ఆదివారం గ్రామంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరుతూ పార్టీ గ్రామ నాయకులు ఇంటింటా తిరిగి ప్రచారం చేశారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వ పరంగా కలిగిన పథకాల లబ్ధి వివరాలను తెలిపే బ్రోచర్‌ను అందజేశారు. మీకు, మీ కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను, ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. టీడీపీ పాలనలో జరిగిన అన్యాయాన్ని, హామీలు నెరవేర్చని విషయాన్ని గుర్తుంచుకుని, ప్రజల బాగోగులకు ఎవరు బాధ్యత తీసుకుంటున్నారో గ్రహించి మీ ఓటుతో వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దగ్గు నాగేంద్ర, పార్టీ నాయకులు చనుమూరి శివ, శెట్టి రాజా పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఇంటింటా ప్రచారం

ఉంగుటూరు: నారాయణపురంలో ఆదివారం వైఎస్సార్ సీపీ ఇంటింటా ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ కాలనీ బీ-బ్లాక్‌లోని ప్రతి కుటుంబాన్ని కలిసి జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు పార్టీ మండల కన్వీనర్ మంగారావు వివరించారు. అక్క చెల్లెమ్మలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఈ పథకాలన్నీ కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మన జగనన్నని గెలిపించుకోవాలని కోరారు. ఉంగుటూరు నియోజకవర్గంలో వాసుబాబును అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పైడి అరుణ్‌కుమార్, ఎంపీటీసీ బండారు నాగరాజు, అరవెల్లి మహాలక్ష్మి దానయ్య, ఆర్‌బీకే చైర్మన్లు, వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

నేడు బావాయిపాలెంలో డిజిటల్ లైబ్రరీ ప్రారంభం

నిడమర్రు: బావాయిపాలెంలో సోమవారం ఉదయం 9 గంటలకు రూ.21.10 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ భవనాన్ని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు ప్రారంభిస్తారని మండల కన్వీనర్ సంకు సత్యకుమార్ తెలిపారు. సిద్ధాపురంలో గడపగడపకు నిధులు రూ.5 లక్షల వ్యయంతో గ్రామ శ్మశాన వాటిక అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొంటారని తెలిపారు.

ఎన్నికల హామీలన్నీ నెరవేర్చాం

ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



ముండూరు ఎస్సీ ఏరియాలో రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



కొండలరావుపాలెం కార్యాలయంలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

పెదవేగి : మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని పవిత్రంగా భావించి తూచా తప్పకుండా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే కొఠారు అబ్బాయ్య చౌదరి అన్నారు. పెదవేగి మండలం ముండూరు గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహించిన పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముండూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ ఏరియాలో రూ.12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. లో ఓల్టేజి సమస్య పరిష్కరించడం కోసం బ్రాహ్మణవారి వీధిలో 25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ పి శ్రీనివాస్, ఏఈ కె నాగేషు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంగంపాలెంలో...

ముండూరు పంచాయతీ పరిధిలోని వెంగంపాలెంలో ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వెంగంపాలెంలో నూతన బోరు పనులకు, షెడ్డు పనులకు అబ్బయ్యచౌదరి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యుడు నెరుసు నాగసత్యం, ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సొసైటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

అర్హతే ప్రామాణికం పథకాల అమలు

అర్హత ఒక్కటే ప్రామాణికంగా ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ అని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. ఆదివారం పెదవేగి మండలంలోని కొండలరావుపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో పెదవేగి, లక్ష్మీపురం, గార్లమడుగు గ్రామాలకు చెందిన వైఎస్సార్ సీపీ ముఖ్య నాయకులతో అబ్బయ్యచౌదరి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని, ప్రజలకు అందించిన సంక్షేమాన్ని ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో బూత్ కమిటీలు పగడ్బందీగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు దెందులూరులో వైఎస్సార్ చేయూత సభ



దెందులూరు ఇందరవనంలో వైఎస్సార్ చేయూత సభకు ఏర్పాట్లు చేస్తున్న కామిరెడ్డి నాని తదితరులు

దెందులూరు: దెందులూరు ఇంద్రవనంలో సోమవారం వైఎస్సార్ చేయూత పథకాన్ని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి ప్రారంభిస్తారని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. ఆదివారం ఇంద్రవనంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రారంభించనున్న వైఎస్సార్ చేయూత పథకం ప్రారంభించనున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం నాని మాట్లాడుతూ దెందులూరు మండలం నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల రిజిస్ట్రేషన్ పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేస్తారన్నారు. ఇటీవల రూ.70 లక్షలతో నిర్మించిన కోఆపరేటివ్ బ్యాంకు నుంచి జగనన్న కాలనీ వరకు రోడ్డును ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి ప్రారంభోత్సవం చేస్తారన్నారు. ఈ రెండు కార్యక్రమాలకు లబ్ధిదారులు వైఎస్సార్ సీపీ శ్రేణులు, నాయకులు, గృహసారథులు హాజరై విజయవంతం చేయాలని నాని కోరారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పోకల రాంబాబు, విజయవాడ దుర్గమ్మ ఆలయ ట్రస్టు బోర్డు డైరెక్టర్ తొత్తడి వేదకుమారి, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొలుసు గణపతిరావు, నాయకులు మొటపర్తి రాంబాబు, యువజన విభాగం మండల అధ్యక్షుడు గొరిపర్తి శ్రీనివాసరావు ఉన్నారు.